తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
27.03.2024
పేజీలు : 08
Follow :

# నకిలీ పత్రాలు సృష్టించి.. అక్రమంగా భూమి కబ్జా చేసి..

## ఆక్రమించినందుకు అప్పటి ఎమ్మార్వోతో సహా నలుగురుపై కేసు

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** మంగళ వారం ఈ కేసులో ఎ1గా ఉన్న మాజీ చింతకుంట సర్పంచ్ , ప్రస్తుత కొత్తపల్లి జడ్పీటీసీ భర్త (కాంగ్రెస్) పిట్టల రవీందర్ ను రిమాండ్ చేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు. పామ్ రాజ్ దేవి దాస్ రావు హైదరాబాద్ మాదాపూర్ లో నివాసముంటున్న వారి తండ్రి పామ్ రాజ్ గోవిందా రావు కు 1954 వ సంవత్సరం కాస్రా పహాణి ద్వారా చింతకుంట గ్రామ శివారు సర్వే నెంబర్ 106 లో ఐదు ఎకరాల 08 గుంటల భూమి ఉండేదని, అట్టి భూమిలో అందరికి అమ్ముకోగా 20 గుంటల భూమి మిగిలి ఉండేదని తెలిపారు. ఈ 20 గుంటల భూమి ధరణి తన తండ్రి పేరే ఉండేదని పహాణి లో మాత్రం పేరు టాంపర్ అయి అక్రమంగా న్యాలమడుగు చిన్న వీరయ్య పేరు వచ్చిందని పేర్కొన్నారు. దీనిని గ్రహించిన అప్పటి సర్పంచ్ అయిన పిట్టల రవిందర్



కాజేయాలనే దుర్బుద్ధితో వీరయ్య పేరుగల మరో వ్యక్తి కుమారుడి రాజయ్య పేరు పై అప్పటి ఎమ్మార్వో మోహన్ రెడ్డి ద్వారా కుమ్మక్కై తప్పుడు విరాసత్ ద్వారా ధ్రువ పత్రాలు చేయించారని, రాజయ్య నుండి ముందుగానే నిర్ణయించుకున్న పథకం ప్రకారం గడ్డం ఆది రెడ్డి పేరున 2009 వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయించారని ఆది రెడ్డి నుండి 2010 వ సంవత్సరంలో పిట్టల రవీందర్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుని అట్టి భూమి తనదేనని ఈ తప్పుడు పత్రాలు అడ్డుపెట్టుకుని దానిని దౌర్జన్యంగా , అక్రమంగా దున్నుతున్నా డని , అడ్డుగా వెళ్తే ఆ భూమి తనదేనని , ఇంకోసారి మీరు వస్తే చంపేస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నాడని బాధితుడు పామ్ రాజ్ దేవి దాస్ రావు ఇచ్చిన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఇన్స్పెక్టర్ ఎ. ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణలో తెలిపిన భాధితుడు వివరాలు నిజమేనని నిరూపణ అయినందున నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి దుర్బుద్ధితో భూమిని కాజేయాలని ప్రయత్నించిన, సహకరించిన అప్పటి ఎమ్మార్వో తో సహా నలుగురిపై 1.పిట్టల రవీందర్, 2.గడ్డం ఆది రెడ్డి, 3.న్యాల మడుగు రాజయ్య,

మిగతా 2లో..

# ఒకే భూమి.. పలువురికి అమ్మకం

## తప్పుడు పత్రాలు సృష్టించి దోచుకున్న వైనం

## కార్పొరేటర్ భర్త ఆకుల ప్రకాష్‌తో పాటు 5 గురిపై కేసు



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** తప్పుడు పత్రాలు సృష్టించి ఒకే భూమిని పలువురికి అమ్మి అమాయక ప్రజలయిన విక్రయ దారులను మోసం చేసి బెదిరింపులకు గురిచేసిన ఘటనలో 7 వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఆకుల ప్రకాష్ తో సహా ఐదుగురిపై కేసు నమోదు చేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు. తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం కు చెందిన వంతడపుల సంపత్ అనే వ్యక్తి తొమ్మిద్రు నర్సింహారావు వద్ద 1998 లో ప్లాటును ఖరీదు చేసాడని, తొమ్మిదురు నర్సింహారావు 1998 లో సర్వే నంబర్లయిన 159/ఎఫ్ లో 10 గుంటలు , 161/ఎఫ్ లో 09 గుంటలు, 162/ఎఫ్ లో 14 గుంటలు మొత్తంగా 33 గుంటలు కరీంనగర్ జిల్లా వల్లంపహాడ్ లో గల భూమిని ఖరీదు చేసి ప్లాట్ లుగా విభజించి పలువురికి విక్రయించాడని అందులో తాను కూడా ఒక ప్లాట్ ను ఖరీదు చేసానని తెలిపాడు. ఇదిలా ఉండగా తొమ్మిద్రు నరసింహారావు పలువురికి విక్రయించిన భూమిని అక్రమంగా 'విక్రయ దస్తావేజు రిజిస్ట్రేషన్ చేయించుకుని, తిరిగి అట్టి భూమిని కరీంనగర్ గోదాం గడ్డకు చెందిన అబ్దుల్ హాఫీజ్ కు 33 గుంటలు గుత్తాగా విక్రయించగా అబ్దుల్ హాఫీజ్ అందులో నుండి సర్వే నెంబర్ 159/ఎఫ్

మిగతా 2లో..

# వక్ఫ్‌బోర్డు భూములు యధేచ్ఛగా కబ్జా..



- ఆ భూముల్లో కోళ్ళ ఫారాలు
- రైతుబంధూ తీసుకుంటున్న వైనం
- నాయకులకు అధికారుల వత్తాసు
- బడా నాయకుల పేర్లతో బెదిరింపులు

**బిచ్కుంద మార్చి (జనంసాక్షి):** వక్ఫ్ బోర్డు భూములకు రైతు బంధు వస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విచారణ చేపట్టి ప్రజాధనం వృధా కాకుండా చూడాలని వారు ప్రాధేయపడుతున్నారు. అక్రమార్కుల కన్ను ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూములపై పడింది. యథేచ్ఛగా కబ్జా చేస్తూ సోమ్ము చేసుకుంటున్నారు. అయినా సంబంధిత అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నాం న్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శాంతాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి ప్రైవేటు భూమితో పాటు ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూమిని కూడా కబ్జా చేసి ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతు, పదవి విరమణ కాగానే కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చెప్పగానే బీఆర్ఎస్ పార్టీ గత ఎమ్మెల్యే కనీసం జెండా పట్టని ఆ వ్యక్తికి కీలక నామినేటెడ్ పదవి ఇవ్వడం గమనార్హం. పదవిని అడ్డుపెట్టుకుని ధనార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా దర్జాగా కబ్జా చేస్తున్నాడు. 39, 287, 288 గల సర్వే నంబర్ వక్ఫ్ బోర్డు భూములు ఆ గ్రామంలో సుమారు 10 ఎకరాల భూమి లో 4 ఎకరాల 13 గుంటలు తన పేరుతో నకిలీ డాక్యుమెంట్ తయారు చేసుకోవడానికి సిద్ధపడ్డాడని ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తప్పుడు దృవపత్రాలు సృష్టించి ఫోర్జరీ చేసాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే కబ్జా చేసిన భూములపై యధేచ్ఛగా కోళ్ళ ఫారం కొనసాగించడం కొసమెరుపు. ప్రశ్నించే వారికి ముడుపులు వినకపోతే బెదిరింపులకు పాల్పడి, లేదంటే ఏదైనా కేసుల్లో ఇరికించి సదరు ఆ వ్యక్తి లబ్ధి పొందేందుకు సిద్ధపడ్డాడని మండల ప్రజలు

మిగతా 2లో..




# లైసెన్స్‌డ్ తుపాకులు సరెండర్ చేయాలి

### పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్..



**గోదావరిఖని, మార్చి 26, (జనంసాక్షి):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని లైసెన్స్ కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాలు జారీచేశారు. పార్లమెంట్ ఎన్నికకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో పోలీసుశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టింది.ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం..కమిషనరేట్ పరిధిలో నివసిస్తూ, లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్నవారంతా సమీపంలోని పోలీసుస్టేషన్‌లో డిపాజిట్ చేయాలని సూచించారు.ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సందర్భంగా ముం దస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలని, అలా చేయని వారిపై కేసులు పెట్టేందుకు వెనకాడమని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సీపీ తెలిపారు.డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి జూన్ 7న తీసుకోవచ్చని సూచించారు.ఈ విషయంలో జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని తెలిపారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఐజి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,వేములవాడ (జనంసాక్షి):** పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని వరంగల్ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ డిఐజి సుభాషిణి మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డురూ మును, కంప్యూటర్ విభాగాన్ని, పలు రికా ర్డులను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ చేయించు కోవడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే సబ్ రిజిస్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని, వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. సబ్ రిజిస్టర్ చెర్ల సురేంద్రబాబు సిబ్బంది ఉన్నారు.



# కరాటే విద్యార్థుల ప్రతిభ

**అభినంధించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :** ఓదెల మండలంలోని కస్తూరిబా పాఠశాలకు చెందిన విద్యార్థులు కుంగ్ ఫూ లో శిక్షణ పొంది బ్లాక్ బెల్ట్ సాధించిన ఎం. కీర్తన, జే. సిరిచందన, పి.యశశ్విని తో పాటు కేజీబీవీ ,పేట్ స్వరూప రాణి ను శాలువాతో సత్కరించి అభినంధించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పలు పాఠశాలల ఉపాధ్యాయలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# గీత కార్మికునికి గాయాలు..

**రామగుండం, మార్చి 26, (జనంసాక్షి):** అంతర్గం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన.మేరుగు లక్ష్మణ్ గౌడ్ అనే గీత కార్మికుడు మంగళవారం ఈత చెట్టుపై నుండి ప్రమాదవ జారి పడటంతో గాయాలయ్యాయి. ఈత చెట్టు ఎక్కి కళ్ళు గిస్తుండగా నిచ్చన జారటంతో కింద పడి కేకలు వేయటంతో తోటి కార్మికులు చేరుకొని. ప్రయివేట్ వాహనంలో గోదావరిఖనిలోని అస్పత్రికి తరలించగా. పరీక్షించిన వైద్యులు చేతి బుజం పైన ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారని బాధితుడు తెలిపాడు. కాగా ప్రభుత్వ పరంగా ఆడుకోవాలని బాధితుని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

# పంచాయతీ పేరుతో డబ్బులు అపహరణ

**ఇద్దరు వ్యక్తులపై కేసు**

**రామడుగు(జనంసాక్షి):** గోపాలరావుపేట గ్రామానికి చెందిన గడ్డం వేణు(35) అను అతడు తన భార్యతో మనస్పర్థలు రావడం వలన వారిద్దరూ విడిపోవడానికి కోర్ట్ ద్వారా విడాకుల కొరకు అంగీకారం కుదుర్చుకున్నారు ఇందులో ఇద్దరు పెద్దమనుషులైనా తిరుమలాపూర్ గ్రామానికి చెందిన తడగొండ రాజు లంక మల్లేశం ఇద్దరూ జోక్యం చేసుకొని పంచాయతీ నిర్వహించి బాధితుడైన గడ్డం వేణు యొక్క రూ.2 లక్షలనుఆ ఇద్దరు పెద్దమనుషులు వారి పేరు మీద ఫిక్సెడ్ చేయించుకున్నారు. భార్యాభర్తల విడాకుల అగ్రిమెంటులో కోర్టు ద్వారా విడాకుల అగ్రీమెంట్ పూర్తికాకముందే ఆ ఇద్దరి పెద్దమనుషులు వేణుకు తెలియజేయకుండా బ్యాంకులో పిక్స్ డిపాజిట్ చేయించుకున్న డబ్బును విత్ డ్రా చేసుకొని సొంతానికి వాడుకుని తిరిగి వేణుకు ఇవ్వకుండా అతనిని వేదిస్తూ మోసం చేశారు. ఈ విషయమై వేణు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ, ఎం సురేందర్ ఆ ఇద్దరు పెద్ద మనుషులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# అప్పులు చేసి తిప్పలపాలు

## అప్పులు చేసి పనులు చేసిన సర్పంచులు.. నేటికీ అందని బిల్లులు

**బిచ్కుంద మార్చి (జనంసాక్షి):** తాజా మాజీ సర్పంచులు తమ హయాంలో అభివృద్ధి పనులు చేసి పరేషాన్ అవుతున్నామని నిరాశకు గురవుతున్నారు. లక్షల్లో బిల్లులు పెండింగ్లో ఉన్నాయని చెబుతున్నారు. గ్రామ పంచాయతీల్లో గత సర్పంచులు లక్షల్లో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టారు. ఊరికి బాగుచేయాలనే ఉద్దేశ్యంతో సొంత డబ్బుతో కొందరు, ఎక్కడెక్కడో అప్పులు చేసి మరికొందరు పనులు చేశారు. ప్రతీ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్లు, వైకుంఠధామాలు, ప్రకృతివనాలు, డంపింగ్ యార్డులు ఇతర అభివృద్ధి పనులకు సర్పంచులు అప్పులు చేశారు. ప్రధానంగా ఉపాధిహామీ పథకం, పంచాయతీరాజ్ ద్వారా చేపట్టిన బకాయిలు గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణం వంటి ఎక్కువగా ఉన్నాయి. పల్లె ప్రగతి పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుండడంతో అనేక పనులకు ఇబ్బందులే ఎదురయ్యాయి. వచ్చిన నిధులను గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు, ఆర్థిక సంఘం నిధుల వినియోగం మార్గదర్శకాల ప్రకారమే ఖర్చు చేయాల్సి ఉండడంతో గత సర్పంచులు ఆ నిధులను ఇతర వాటికి ఖర్చు చేసే వెసులుబాటు లేకుండా పోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంఘం నిధులు పెంచినా మండల పరిషత్, జిల్లా పరిషత్లకు నిధులు కేటాయించడంతో గ్రామ పంచాయతీలకు నిధుల కొరత ఏర్పడింది. గతంలో గ్రామాల్లోని రిజిస్ట్రేషన్ల పన్ను, ఇతర వనరుల నుంచి వచ్చే అదాయాన్ని అయా గ్రామ పంచాయతీలకే కేటాయించేవారు. ప్రస్తుతం ఆ ఆదాయాన్ని ఇతర గ్రామాలకు కూడా కేటాయిస్తుండడంతో ఇబ్బందులు వచ్చాయని తాజా మాజీ సర్పంచులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీల్లో కొందరిని మినహాయిస్తే మిగతా అందరు సర్పంచులు గతంలో అధికార పార్టీలోనే ఉన్నారు. అభివృద్ధి పనులకోసం అప్పులు చేసి బిల్లులు రాకపోయినా బయటకు చెప్పుకోలేక మదనపడ్డారు. ఏ సర్పంచ్ ను కదిలించినా బిల్లుల కోసం అడగలేకపోతున్నామని వాపోయారు. ఎవరైనా అడిగితే ప్రభుత్వం మనదే అడిగితే ఎట్లా అని అడగలేకపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పనిచేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు చేయాలని కోరారు.

# నకిలీ పత్రాలు సృష్టించి.. అక్రమంగా భూమి కబ్జా చేసి..

– ఆక్రమించినందుకు అప్పటి ఎమ్మార్వోతో సహా నలుగురుపై కేసు నమోదు

4. మోహన్ రెడ్డి (అప్పటి ఎమ్మార్వో ) లపై పలు సెక్షన్ల 467, 468, 471, 409, 420, 447, 427, 341, 506, 120- బి ఆర్ / డబ్లు 34 ఐపిసి కింద కేసు నమోదు కాగా, మాజీ చింతకుంట సర్పంచ్, ప్రస్తుత కొత్తపల్లి జెడ్పిటిసి భర్త అయిన పిట్టల రవీందర్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా నిందితుడికి 14 రోజుల రిమాండు విధించి జైలుకు తరలించారని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.

## ఒకే భూమి పలువురికి అమ్మకం

లో గల 10 గుంటల భూమిని కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన 7వ డివిజన్ కార్పోరేటర్ భర్త అయిన ఆకుల ప్రకాష్ పేరిట రిజిస్ట్రేషన్ చేశాడన్నారు. తిరిగి ఇట్టి భూమిలో నుండి 03 గుంటలు , కరీంనగర్ కట్టరాంపూర్ కు చెందిన ఉప్పు సురేష్ కు, కరీంనగర్ వావిలాలపల్లికి చెందిన కట్ట రమ్యలు కావాలనే దురుద్దేశంతో తక్కువ ధరకు కొనుగోలు చేసి అసలు విక్రయదారులైన వారిని భూమి పైకి వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో తెలిపిన భాధితుడు వివరాలు నిజమేనని నిరూపణ అయినందున నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి దుర్బుద్ధితో భూమిని కాజేయాలని ప్రయత్నించిన, సహకరించిన ఐదుగురిపై 1. తొమ్మిద్రు నరసింహారావు, 2. ఆకుల ప్రకాష్ , 3. మొహమ్మద్ అబ్దుల్ హాఫీజ్, 4. ఉప్పు సురేష్ 5. కట్ట రమ్య. లపై పలు సెక్షన్ల 467, 409, 420, 447, 341, 506, 120–బి, 109 ఆర్/డబ్లు 34 ఐపీసీ, ౹ావఇ 3(1), 3(2) (విఏ) అఫ్ ఎస్సి, ఎస్టీ అమెండ్మెంట్ ఆక్ట్ 2015 కింద కేసు నమోదు కాగా, ఎ2 గా వున్న 7 వ డివిజన్ కార్పొరేటర్ భర్త అయిన ఆకుల ప్రకాష్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా నిందితుడికి 14 రోజుల రిమాండు విధించి జైలుకు తరలించారని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.

# వక్ఫ్‌బోర్డు భూములు యధేచ్ఛగా కబ్జా..

గుసగుసలాడుకుంటున్నారు. అదేవిధంగా మండలకేంద్రంలో గల 1001 సర్వే నంబర్ వక్ఫ్ బోర్డు భూములు సైతం కబ్జా అయినట్లు కీలక సమాచారం. స్థానిక అధికారులకు ముడుపులు అందిస్తూ ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రియల్టర్లు, బడా నాయకులు ఇచ్చే మామూళ్లకు కిందిస్థాయి రెవెన్యూ అధికారులు తప్పుడు సమాచారం ఇస్తూ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలుస్తోంది. ఏండ్ల తరబడి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములు ఒక్కసారిగా రియల్టర్ల చేతుల్లోకి వెళ్లడం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. నాయకుల ఒత్తిళ్లకు తూతూ మంత్రంగా సర్వేలు నిర్వహిస్తూ ఎక్కడో ఒకచోట ప్రభుత్వ స్థలమని బోర్డు పాతి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కోట్ల రూపాయలు విలువ చేసే భూములను ఆక్రమించుకొని రియల్టర్లు సొమ్ము చేసుకుంటున్నా, రెవెన్యూ అధికారులు నిద్రమత్తు వీడటం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అక్రమార్కులకు అనుకూలంగా నివేదికలు ఇచ్చి సహకరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

**మండల తహశీల్దార్ సురేష్ ను జనంసాక్షి సంప్రదించగా**

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసినా, కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు కబ్జా అయితే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు ఉంటే ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని, శాంతాపూర్ గ్రామంలో వక్ఫ్ బోర్డు భూములు కబ్జా అయినట్లు తమ దృష్టికి వచ్చిందని త్వరలో సర్వే చేస్తామని పేర్కొన్నారు. కానీ విచారణకు మాత్రం మౌనం వహిస్తున్నారు. ముడుపులు అందాయా లేదా బెదిరింపులు వచ్చాయా అని జనం సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చేయగలరని ప్రజలు కోరుతున్నారు.

# పంటలు ఎండుతున్నాయ్.. నీరు విడుదల చేయండి

## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు... మందు డబ్బాలు, వరికోయలతో రైతుల ధర్నా



**మంథని, (జనంసాక్షి) :** వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి చేతికందే దశలో పంటలు కళ్ళముందే సాగునీరు అందక బీటలు వారి ఎండిపోతుండడంతో రైతులు ఆవేదనలతో రోడ్డెక్కారు. మందు డబ్బాలు వరి కొయ్యలతో పెద్ద ఎత్తున నిరసనకు దిగిన సంఘటన మంగళవారం మంథని పట్టణంలో చోటు చేసుకుంది. ఎండిపోతున్న పంటలకు సాగునీరు ఇవ్వాలంటూ మంథని – గోదావరిఖని ప్రధాన రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు. మంథని మండలం కన్నాల వాగు నుంచి నీరు ఇవ్వాలని రైతులు ఆందోళన చేపట్టారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. అధికారులకు నీళ్ళు ఇస్తామని చెప్పి తప్పిం చుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మందు డబ్బాలో పాటు వరికొ య్యలతో ధర్నా రాస్తారోకో చేపట్టారు. సింగరేణి నుంచి బొక్కలవాగు ద్వారా కన్నాల వాగుకు వస్తున్న నీటిని ఎగువన ఉన్న కొంతమంది రైతులు మోటార్లు పెట్టడంతో కింద సాగుచేస్తున్న రైతులకు సాగు నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సాగునీరు ఇవ్వా లంటూ రైతులు పోలీస్ అధికారుల కాళ్లు పట్టుకున్నారు. సుమారు గంటపాటు జరిగిన ధర్నాతో మంథని – గోదావ రిఖని ప్రధాన రహదారిపై ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపో యాయి.ధర్నా స్థలానికి ఇరిగేషన్ అధికారులు వచ్చి కాలువకు పెట్టిన మోటార్లు తొలగించి రెండు రోజుల్లో సాగునీరు వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# లయన్స్ క్లబ్ జిల్లా ఉపగవర్నర్‌గా భద్రేశం ఎన్నిక

**చొప్పదండి, మార్చి28 (జనం సాక్షి):** లయన్స్ క్లబ్ జిల్లా 320జీ 2024-25 సంవత్సరానికి రెండవ ఉపగవర్నర్ గా చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యుడు, జిల్లా అదనపు కార్యదర్శి లయన్ మోర భద్రేశం ఎన్నికయ్యాడు. కరీంనగర్లో నిర్వహించిన.. 8వ జిల్లా వార్షిక సమావేశంలో నిర్వహించిన ఎన్నికలో మోరభద్రేశం గెలుపొందారు. 320జీ పరిధిలోని 108 క్లబ్ లనుండి వచ్చిన సభ్యులు ఓట్లు వేసి మోరభద్రేశంను భారీ మెజారిటీతో గెలిచారు . తనపై నమ్మకంతో ఉప గవర్నర్ గా గెలిపించిన 108క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉపగవర్నర్ ఎన్నికైన భద్రేశంను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహీపని మల్లేశం, సెక్రటరీ దూసరాము, కోశాదికారి మామిడి రాజేశ్ పదార్ క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, జిల్లా కోఆర్డినేటర్ వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మీకాంతం, తాటికొండ శ్రీనివాస్, కొల్లూరి జితేందర్, జిల్లా చైర్పర్సన్ చింతలదవి, తౌడుపునూరి లక్ష్మయ్య, నలుమారు సుధాకర్, గొల్లపల్లి నరేష్, తొడుపునూరి సత్యనారాయణ, అనంతరెడ్డి, సిరిపురం రాజు, తాటిపల్లి శివలు అభినందించారు.

## గూడెంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవం



**ముస్తాబాద్ మార్చి 26 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థానం ఆలయ కమిటీ. చైర్మన్ గంభీ రావు పేట బాలయ్య అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో . సహిత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మంగళ వారం పాల్గొన పాడ్యమి. సేవా కాలం ప్రబోధికి. తీర్థ ప్రసాద గోష్టి. నిత్య వాహనం. సుదర్శన వాహనం. పూర్ణ ఉతి. బలిహారణం. తీర్థ ప్రసాద గోష్టి. అష్టా త్తర శతకాల అభిషేకము.108. శ్రీ విష్ణు . పారాయ ణము. నిర్వహించబడును. శుక్రవారం వరకు. శ్రీ వెంకటేశ్వర దేవుని కల్యాణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తీర్థప్రసాదాలు తీసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ బాలయ్య కోరారు. ఈ కార్యక్రమంలో చిట్లేని అంజన్ రావు. ఆలయ కమిటీ సభ్యులు గూడెం కుల పెద్దలు . దాతలు. అర్చకులు. కె శ్రీకాంత్ చార్యులు. ఆలయ అర్చకులు. పణిహారం ప్రవీణ్యచార్యులు. మహిళలు భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు

## పుస్తె మట్టలు వితరణ చేసిన ఎంపీపీ



**ముస్తాబాద్ మార్చి 26 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో మద్దికుంటా లత పోషయ్య దంపతుల. కూతురు పద్మ వివాహం 30వ తేదీన ఉన్నందునా.వారి ఇంటికి వెళ్లి పుస్తె ,మట్టెలు వితరణ చేసిన ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు. ఈ పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు అందించిన మాజీ సర్పంచ్ లు డిచెర్ల దేవయ్య. తడెపు ఎల్లం,కొమ్మటి రాజమల్లు .లక్ష్మణ్ గుప్తా,పోతారం సతీష్, బాల కొమురయ్య ,భారత్, శ్రీకాంత్, లింగం సోషల్ మీడియా వారియర్ బద్దీపడిగే నందు తదితరులు అందించారు .ఎంపీపీ జనగామ శరత్ రావు గారి మంచి మనసుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం



**ముస్తాబాద్ మార్చి 26 ( జనం సాక్షి)** మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని షీ టీం ఏ ఎస్ ఐ ప్రమీల అన్నారు.ముస్తాబాద్ మండల కేంద్రం లోని స్థానిక నవ జ్యోతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ మహిళలు ,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలో విద్యార్థినులు ,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలని అన్నారు మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు విద్యార్థినిలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్న ఎవరైనా ఇవ్విటీజింగ్ పాల్పడితే.నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఏ ఎస్ ఐ ప్రమీల, ప్రియాంక, రమాదేవి,పాఠశాల కరస్పాండెంట్ కేజె ప్రకాష్ ఉపాధ్యాయనీలు స్రవంతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రుద్రంగిలో నేడు రామాలయం నిర్మాణానికి భూమి పూజ

**రుద్రంగి మార్చి 26 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం నూతనంగా నిర్మించబోయే సీతారామ ఆలయానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఆంజనేయ స్వాముల రుద్రంగి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం,ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డు సభ్యుల తో పాటు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆంజనేయ స్వాములు గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు ప్రముఖులు అన్ని కుల సంఘ సభ్యులు మహిళా సంఘ సభ్యులు యువజన సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

# మహిళల భద్రతే షీ టీం లక్ష్యం



**ముస్తాబాద్ మార్చి 26 ( జనం సాక్షి)** మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని షీ టీం ఏ ఎస్ ఐ ప్రమీల అన్నారు.ముస్తాబాద్ మండల కేంద్రం లోని స్థానిక నవ జ్యోతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ మహిళలు,యు వతులు ,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటా మన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలని అన్నారు మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగ ంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు విద్యార్థినిలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్న ఎవరైనా ఇవ్విటీజింగ్ పాల్పడితే.నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఏ ఎస్ ఐ ప్రమీల, ప్రియాంక, రమాదేవి,పాఠశాల కరస్పాండెంట్ కేజె ప్రకాష్ ఉపాధ్యాయనీలు స్రవంతి, సునీత,లత,మాధవి. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక చింతన తోనే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి

### హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు వోడితల ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 26 ( జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలోని మారుతీ నగర్ కాలనీలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న 25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా పడిపూజ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ బాధ్యులు వోడితల ప్రణవ్ పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోనికి ఈ మార్గము గుండా చాలాసార్లు ప్రయాణించడం జరిగిందని, అయ్యప్ప స్వామి పుట్టినరోజు నాడు పడిపూజ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక చింతన తోనే అనుకున్న లక్ష్యాలు కోరికలు నెరవేరుతాయని, మనిషి జీవితంలో తప్పకుండా భగవంతుని నామస్మరణ చేయడం జరుగుతుందనీ,అయ్యప్ప దీక్ష కఠినమైన నిర్ణయాలతో కూడుకొని ఉండేదని, అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను జరిగాయని , మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలు నిర్వహించిన అయ్యప్ప కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి దీప దూపా నైవేద్యాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, తాను ఏ స్థాయిలో ఉన్న జమ్మికుంట అయ్యప్ప స్వామిని మరవబోనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, పూజారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సంపద వనాన్ని పరిశీలించిన ఎంపీడీవో, ఎఫ్ఆర్ఓ



**శంకరపట్నం, మార్చి 26(జనం సాక్షి):** పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం గ్రామీణ ప్రాంతాలు ఏర్పాటు చేసిన సంపద వనాలను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పరిరక్షించాలని శంక రపట్నం ఎంపీడీవో శ్రీవాణి సూచిం చారు. మంగళవారం మండలంలోని తాడికల్ గ్రామంలో గల తెలంగాణ సంపద వనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, మొక్కల పెంపకం కోసం పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఏఈలు తిరుపతయ్య, రమేష్, ఏపీవో, శారద, పంచాయతీ సెక్రటరీ సమ్మ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శ్రీను బాబు పరామర్శలు



మంథని, (జనంసాక్షి ) : మంథని నియోజక వర్గం పరిధిలోని కాటారం మండలములోని గారెపల్లి లో తోట సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే గారేపల్లి లో గంట సమత మృతిచెందగా వారి కుటుంబాన్ని, బయ్యారంలో రాంబాయి మృతి చెందగా వారి కుటుంబాన్ని దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శించారు.

## తాటి వనం దగ్ధం

**రామగిరి, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం జల్లారం సొసైటీ గౌడ సంఘం మూడు గ్రామాలు చందనాపూర్, సింగిరెడ్డిపల్లి, దుబ్బపల్లి గౌడ కుటుంబాలకు ఆధారమైనటువంటి జల్లారం సొసైటీ తాటి వనంలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం నిప్పు పెట్టారు. దీంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తి చెందాయి. గౌడ సంఘం నాయకులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను తీసుకువచ్చారు.సుమారు 100 ఈత చెట్లు, 100 తాటి చెట్లు ఈ మంటల్లో కాలిపోయినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

